RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక - 56 పేజీలు - 04 వెల - 04/- ఆదివారం 1 డిసెంబర్ 2024

# రాష్ట్రవ్యాప్తంగా 64లక్షల మందికి పింఛన్లు

## పింఛను ఎక్కువగా ఇచ్చే రాష్ట్రంమనదే

### నేమకల్లులో పింఛన్ల పంపిణీలో సీఎం చంద్రబాబు వెల్లడి

- 5 నెలల్లో రూ.18వేల కోట్లు పంపిణీ చేశాం
- 3 నెలలకోసారి పింఛను తీసుకునే సౌకర్యం కల్పించాం
- ప్రజల్లో ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నా
- రాయలసీమను రతనాల సీమగా మార్చుతా
- రాయదుర్గం ఏడారిగా మారకుండా చర్యలు తీసుకున్నాం'
- రాయలసీమలోని ప్రాజెక్టులకు రూ.12,500 కోట్లు
- హంద్రీనీవాపై రూ.4,500 కోట్లు ఖర్చు పెట్టం
- గంజాయి, డ్రగ్స్‌పై కఠిన చర్యలు ఉంటాయి
- ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ అందిస్తాం
- ఎక్కడ అవినీతి జరిగినా ఆయా అధికారులపై చర్యలు






నేమకల్లు,,నవంబర్ 30ఆంధ్ర ప్రగతి : అణగారిన వర్గాలకు అండగా ఉండటమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. అనంతపురం జిల్లా నేమకల్లులో ఇంటింటికి పింఛన్ల పంపిణీలో సీఎం పాల్గొన్నారు. వితంతువు రుద్రమ్మ ఇంటికెళ్లిన సీఎం ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె కుటుంబసభ్యులతోనూ మాట్లాడారు. అనంతరం రుద్రమ్మకు స్వయంగా సీఎం పెన్షన్ అందించారు. ఇల్లు లేదని రుద్రమ్మ చెప్పడంతో వారికి వీలైనంత త్వరగా స్థలం కేటాయించి ఇల్లు కట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నేమకల్లులో దివ్యాంగురాలు భాగ్యమ్మ ఇంటికి సీఎం చంద్రబాబు వెళ్లారు. భాగ్యమ్మ కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భాగ్యమ్మకు దివ్యాంగ పింఛను 15 వేల రూపాయలను అందించారు. నేరుగా ముఖ్యమంత్రి ఇంటికి వచ్చి పెన్షన్ అందించడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ జగదీష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు తమ గ్రామానికి రావడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.పింఛన్ల పంపిణీ అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలో సీఎం మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 64లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని సీఎం తెలిపారు.

మిగతా 2లో

# కేజ్రీవాల్ పై దాడి

- పాదయాత్రలో కేజ్రీవాల్ నడుస్తుండగా ద్రవంతో దాడి
- నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



దిల్లీ నవంబర్ 30ఆంధ్ర ప్రగతి :
దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌పై ఓ వ్యక్తి లిక్విడ్‌ను చల్లాడు. పాదయాత్రలో భాగంగా ప్రజల మధ్య నుంచి అభివాదం చేస్తూ కేజ్రీవాల్? నడుస్తుండగా ఈ ఘటన జరిగింది. దీనితో అక్కడ తీవ్రమైన అలజడి ఏర్పడింది.ఫిబ్రవరిలో దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో మాలవీయ నగర్‌లో పాదయాత్ర చేస్తున్న కేజ్రీవాల్‌పై ఒక వ్యక్తి గుర్తు తెలియని ద్రవాన్ని చిమ్మడం కలకలం సృష్టించింది. అయితే వెంటనే అప్రమత్తమైన కేజ్రీవాల్ భద్రతాసిబ్బంది ఆ వ్యక్తిని వెనక్కిలాగేశారు. కోపంతో కేజ్రీవాల్ అభిమానులు అతడిపై దాడిచేశారు. నిందితుడిని కొట్టుకుంటూ కేజ్రీవాల్‌కు దూరంగా తీసుకెళ్లారు. పోలీసులు వెంటనే ఓ తాడుతో కేజ్రీవాల్ చుట్టూ భద్రతావలయంగా ఏర్పడ్డారు. అయితే కేజ్రీవాల్?పై లిక్విడ్ అటాక్? చేసిన నిందితుడు అదే ప్రాంతానికి చెందినవాడని సమాచారం. దిల్లీలో శాంతిభద్రతలు కేంద్రహోం శాఖ పరిధిలో ఉంటాయి. తాజా ఘటన నేపథ్యంలో బీజేపీపై ఆప్ పార్టీ తీవ్రంగా మండిపడింది. దేశ రాజధానిలో ఒక మాజీ ముఖ్యమంత్రికే భద్రత లేనప్పుడు, ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించింది. దిల్లీలో శాంతిభద్రతలు క్షీణించాయని ధ్వజమెత్తింది.

# నటి జెత్వానీ కేసు: ఐపీఎస్ లకు బెయిల్ ఇవ్వొద్దంటూ సీఐడీ అఫిడవిట్

ముందస్తు బెయిల్ పిటిషన్లు దాఖలు చేసిన ఐపీఎస్ అధికారులు

హైకోర్టులో అఫిడవిట్ సమర్పించిన సీఐడీ




# అధికారులు సహకరించవద్దని చంద్రబాబు, లోకేశ్ ఏమైనా చెప్పారా

మీకు అధికారులు సహకరించకపోవడం ఏంటి?: అంబటి

- నిన్న కాకినాడ పోర్టు తనిఖీ చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- అధికారులు సహకరించలేదని తీవ్ర అసంతృప్తి
- పవన్ కల్యాణ్ పరిస్థితి విచిత్రంగా ఉందన్న అంబటి రాంబాబు
- అధికారంలో ఉన్నది మీరే కదా అంటూ వ్యాఖ్యలు




అమరావతి,నవంబర్ 30ఆంధ్ర ప్రగతి :
ఇటీవల కాలంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తరచుగా పోలీసుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిన్న కాకినాడ పోర్టు తనిఖీ సందర్భంగా అధికారుల తీరుపైనా ఆగ్రహం వెలిబుచ్చారు. తాను కాకినాడ పోర్టుకు తనిఖీకి వస్తుంటే, మీరు రావొద్దంటూ కొందరు రాత్రివేళ ఫోన్లు చేశారని పవన్ వెల్లడించారు. మీరు వస్తే 10 వేల మంది జీవితాలు అతలాకుతలం అవుతాయని చెప్పారని వివరించారు. ఇక అక్రమ బియ్యంతో పట్టుబడిన నౌకను పరిశీలిద్దామనుకుంటే, ఆ నౌకలో మీరు పరిశీలించేందుకు, షిప్ లో పైకి ఎక్కేందుకు అనువైన పరిస్థితులు లేవని అధికారులు చెప్పారని... తనను నౌకలోకి తీసుకెళ్లకుండా అక్కడక్కడే తిప్పారని పవన్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. తాను తనిఖీలకు వస్తుంటే జిల్లా ఎస్పీ సెలవుపై వెళ్లిపోవడం అనుమానం కలిగిస్తోందిన అన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## తీరాన్ని తాకిన 'ఫెయింజల్' తుపాను.

### దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో నేడు, రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు

- ఏపీలో దంచికొడుతున్న భారీ వర్షాలు
- కాకినాడపై ఫెయింజల్ తుపాన్ ప్రభావం
- ఉప్పాడ తీరంపై తీవ్రం ప్రభావం
- పలు జిల్లాల్లో భారీ వర్షాలు
- కోత బారిన తీరప్రాంత గ్రామాలు
- అధికారులు అప్రమత్తంగా
- ఉండాలని సీఎం సూచన
- అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష




అమరావతి,నవంబర్ 30ఆంధ్ర ప్రగతి :
ఫెంగల్ తుపాను ప్రభావం ఆంధ్రప్రదేశ్‌పై స్పష్టంగా కనిపిస్తోంది. రాయలసీమ, కోస్తాంధ్రలో అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా.. నిన్న రాత్రి నుంచి నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. నెల్లూరులో కొన్ని చోట్ల అతి భారీ వర్షాలు పడుతున్నాయి. రోడ్లపై నీరు కూడా నిలుస్తోంది. పెన్నానదిలోకి వర్షపు నీరు పెరుగుతోంది. తిరుమలలో వర్షానికి తోడు ఈదురుగాలులు కూడా వీస్తున్నాయి. భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలి అని టీటీడీ తెలిపింది. ఇక కొన్ని జిల్లాల్లో రైతులు ఆరబెట్టిన వరి ధాన్యం వానకు తడిసిపోయింది. దాంతో వారు ఆవేదన చెందుతున్నారు. సముద్ర తీరపు ప్రాంత మత్స్యకారులు, గ్రామస్థులు నిత్యం భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎక్కడ తమ ఇళ్లు, భూములు సముద్రంలో కలిసి పోతాయోనని బెంబేలెత్తిపోతున్నారు.

# మైనారిటీ సంక్షేమ శాఖ జీవో-47 ఉపసంహరణ..!

-వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి.

-రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్.



2లో

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందిని గాడిలో పెడుతున్న అధికారులు..!

➤రెగ్యులర్ ఉద్యోగి ఒకరు సస్పెండ్...12 మందికి మెమోలు జారీ.?


➤630 మంది కాంట్రాక్టు సిబ్బంది వణుకు.

➤విధులకు హాజరుకాకుండా జీతాలు తీసుకుంటున్న వారిపై దృష్టి.

➤అధికారుల్లో మార్పు వస్తే..సిబ్బందిలో మార్పు వస్తుంది.



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ నవంబర్ 30: నంద్యాల మున్సిపాలిటీ లో సిబ్బందిని దారిలోకి తెచ్చేందుకు మున్సిపల్ అధికారులు కఠిన నిర్ణయాలు తీసుకోవడం విశేషం.నంద్యాల మున్సిపాలిటీలో జరుగుతున్న తతంగం ప్రతి రోజూ ప్రింట్,ఎలక్ట్రానిక్,సోషల్ మీడియా లో పుంకాను, పుంకాలుగా వార్తలు వస్తున్నాయి.సిబ్బందిని గాడిలో పెట్టేందుకు అధికారులు ఒక అడుగు ముందుకువేశారు.విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తున్న ఒక రెగ్యులర్ ఉద్యోగిని సస్పెండ్ చేశారు.12 మంది కాంట్రాక్టు సిబ్బందికి మెమోలు జారీచేసినట్టు సమాచారం.మున్సిపాలిటీలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న దాదాపు 630 మంది సిబ్బందిలో వణుకు పుట్టినట్టు తెలుస్తోంది.ప్రధానంగా కొందరు కాంట్రాక్టు సిబ్బంది ఎక్కడా పనిచేయకుండా జీతాలు తీసుకుంటున్న వారి వారి వివరాలు గోప్యంగా సేకరించి పనిలో ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది.మున్సిపాలిటీలో ప్రస్తుతం కాంట్రాక్టు



పద్ధతిన ప్రభుత్వ లెక్కల ప్రకారం 630 మందికి జీతాలు ఇస్తున్నట్టు తెలుస్తోంది.కొందరు సిబ్బంది ఎక్కడ పనిచేయకుండా జీతాలు తీసుకుంటున్నట్టు ప్రచార మాధ్యమాల్లో వస్తున్న విషయం తెలిసిందే.గతంలో పలు మార్లు పనిచేస్తున్న వారి వివరాలు గోప్యంగా ఉంచకుండా బహిర్గతం చేయాలని అడిగినా సమాధానం లేకపోవడం తెలిసిందే.నేటికీ వారికి ఎవరూ,ఎక్కడ పనిచేస్తున్నారో అంతా గోప్యం,గోప్యం.ఇంతమంది సిబ్బంది ఉన్నా పనులు సక్రమంగా జరగకపోవడం తో అధికారులపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నట్టు తెలుస్తోంది.అధికారుల బదిలీలలో భాగంగా కొత్తగా అధికారులు వచ్చారు.ఇంజనీరింగ్,పబ్లిక్ హెల్త్ విభాగాల్లో ఎవరెవరు,ఎక్కడ పనిచేస్తున్నారు అని అధికారులు వాకబ్ చేస్తున్నారు.అధికారులకు అందిన సమాచారం మేరకు దాదాపు 70 నుంచి 90 మంది పనులకు హాజరు కాకుండా జీతాలు తీసుకుంటున్నట్టు సమాచారం శేఖరించినట్టు తెలుస్తోంది.వీరిలో కొందరు రాజకీయనాయకుల సిఫారసు తో పనిలో చేరి ,పనులు చేయకుండా నెల,నెల జీతాలు తీసుకుంటున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరి కొందరు ప్రతిరోజూ కొందరు అధికారుల ఇంటి పనులు కు ఉపయోగించు కుంటున్నట్టు తెలుస్తోంది. అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని అన్న చందంగా ఇంత మంది సిబ్బంది ఉన్నా పనులు జరగకపోవడంతో కొత్తగా వచ్చిన అధికారులు సిబ్బందిని గాడిలో పెట్టేందుకు కఠిన చర్యలకు పూనుకున్నారు.త్వరలో జీతాలు తీసుకుంటున్న 630 మంది సిబ్బంది ఎక్కడెక్కడ పనిచేస్తున్నారో తెలుసుకునేందుకు అందరినీ పిలిపించి సమావేశం

ఏర్పాటుచేసేందుకు అధికారులు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు సమాచారం.కొందరు సిబ్బంది బాధపడినా అందరినీ గాడిలో పెట్టేందుకు అధికారులు తీసుకున్న నిర్ణయానికి హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే.మరో వైపు కొందరు అధికారుల్లో మార్పు వస్తె కానీ సిబ్బందిలో మార్పు వస్తుందని తెలుసుకోవాలి. సిబ్బంది హాజరుపట్టిలో గోల్ మాల్ ప్రధానం అని తెలుస్తోంది.ఉదయాన్నే కొందరు మస్టర్ లో వచ్చినా రాకపోయినా హాజరు వేయించుకొని డ్యూటిలకు ఎగనామం పెడుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.హాజరు వేయించుకొని ఎగనామం పెట్టే వారి కొందరికి తృణమో,పనమో సమర్పించుకుంటున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.మరో వైపు కొందరు రెగ్యులర్ ఉద్యోగులు అనారోగ్య సమస్యలు అంటూ బదిలీ ఉద్యోగులను ఏర్పాటులో పలు అవకతవకలు జరుగుతున్నట్టు తెలుస్తోంది.రెగ్యులర్ ఉద్యోగుల జీతాలు దాదాపు 70 నుంచి 80 వేలు ఉండగా బదిలీ ఉద్యోగులను ఏర్పాటు చేసి వారికి ఒక 10 నుంచి 15 వేలు ఇస్తున్నట్టు తెలుస్తోంది.కొందరు అధికారులు వీరికి సహకరిస్తూ చీకటి ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.బదిలీ ఉద్యోగుల ఏర్పాటుపై ఉన్నతాధికారులు పూర్తిగా దర్యాప్తు చేస్తే అసలు విషయాలు బయటపడవచ్చు. ఏది ఏమైనా కొత్తగా వచ్చిన అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తే కొందరి బండారం బయటపడుతుంది.గతంలో ఓ రాజకీయ నాయకుడు ఆధారాలతో సహా మీడియా ముందు బయటపెట్టిన విషయం అందరికి తెలిసిందే.

---

## నటి జెత్వానీ కేసు: ఐపీఎస్ లకు బెయిల్ ఇవ్వొద్దంటూ సీఐడీ అఫిడవిట్



అమరావతి,నవంబర్ 30ఆంధ్ర ప్రగతి : ముంబయి నటి కాదంబరి జెత్వానీ కేసుకు సంబంధించి నేడు ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐపీఎస్ అధికారులకు బెయిల్ ఇవ్వొద్దంటూ సీఐడీ అఫిడవిట్ దాఖలు చేసింది. కాంతిరాణా తాతా, విశాల్ గున్నీలకు బెయిల్ ఇవ్వొద్దని సీఐడీ విజ్ఞప్తి చేసింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ కాంతిరాణా తాతా, విశాల్ గున్నీ, కొందరు పోలీసులు, ఓ న్యాయవాది పిటిషన్లు దాఖలు చేశారు.

ఈ నేపథ్యంలో, సీఐడీ అఫిడవిట్ దాఖలు చేసింది. నటి కాదంబరి జెత్వానీ వ్యవహారంలో... చట్టాన్ని కాపాడాల్సిన వారే అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని వివరించింది. జెత్వానీని అక్రమంగా అరెస్ట్ చేశారని అఫిడవిట్ లో ఆరోపించింది. అప్పటి ఇంటెలిజెన్స్ చీఫ్ ఆదేశాలతో ఇదంతా జరిగిందని అఫిడవిట్ లో పేర్కొంది. అప్పటి సీపీ కాంతిరాణా తాతా ముంబయికి విమాన టికెట్లు బుక్ చేశారని తెలిపింది. బెయిల్ ఇస్తే దర్యాప్తు పక్కదారి పట్టే అవకాశముందని సీఐడీ స్పష్టం చేసింది. కాగా, ముందస్తు బెయిల్ పిటిషన్లపై సోమవారం నాడు విచారణ చేపడతామని హైకోర్టు స్పష్టం చేసింది.

## మైనారిటీ సంక్షేమ శాఖ జీవో-47 ఉపసంహరణ..!

**-వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి.**

**-రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్.**



ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 30: గత ప్రభుత్వ హయాంలో జారీ కాబడిన మైనారిటీ సంక్షేమ శాఖ వక్ఫ్ బోర్డు జీవో -47 ను ఉపసంహరిస్తూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసిందని రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో విడుదల చేసిన జీవోను రద్దు చేస్తూ మైనార్టీ సంక్షేమ శాఖ జీవో-75 విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు.21.10.2023 న అప్పటి ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ఏర్పాటు కోసం నామినేట్ చేయబడ్డ సభ్యుల నియామకాల తీరుపై కొందరు రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో, వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎంపిక ప్రక్రియను నిలుపుదల చేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. వివిధ రకాల న్యాయపరమైన సమస్యల తలెత్తిన కారణంగ వక్ఫ్ బోర్డులో పరిపాలన శూన్యత ఏర్పడిందని, ఈ సమస్యను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం జారీ చేసిన, వివాదాస్పదమైన జీవోను రద్దు చేస్తూ నూతనంగా జీవో నెంబర్ 75 ను ప్రభుత్వం శనివారం జారీ చేసిందని మంత్రి ఫరూక్ తెలిపారు. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ మరియు పరిరక్షణ, మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ దిశగానే ప్రభుత్వం చర్యలు చేపడుతుందని మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా 64లక్షల మందికి పింఛన్లు

(మొదటి పేజి తరువాయి)

దేశవ్యాప్తంగా పింఛను ఎక్కువగా ఇచ్చే రాష్ట్రం మనదేనని తెలిపారు. పింఛన్ల కింద 5 నెలల్లో రూ.18వేల కోట్లు ఇచ్చామని పెంచిన పింఛన్లు ఏప్రిల్ నుంచి ఇచ్చామని తెలిపారు. పింఛను 3 నెలలకోసారి తీసుకునే సౌకర్యం కల్పించామని అన్నారు. లబ్ధిదారుల్లో కూలీలు, కార్మికులు ఉన్నారనే ఇలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల్లో ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. అనంతపురం జిల్లా అంటే తనకు ప్రత్యేక అభిమానం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. రాయదుర్గం వెనకబడిన ప్రాంతమని ఈ నియోజకవర్గం ఏడారిగా మారకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. హంద్రీనీవాపై రూ.4,500 కోట్లు, రాయలసీమలోని ప్రాజెక్టులకు రూ.12,500 కోట్లు ఖర్చు పెట్టామని సీఎం వివరించారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. కష్టపడి పనిచేసి సంపద పెంచి పేదలకు పంచుతామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 50 లక్షల మంది గ్యాస్ బుక్ చేసుకున్నారని సిలిండర్‌కు చెల్లించిన డబ్బు 48 గంటల్లో రిఫండ్ చేస్తున్నామని తెలిపారు. గత ఐదేళ్లు ఇసుక దొరక్క లక్షల మంది కూలీలు ఉపాధి కోల్పోయారని ఇక ఇసుక విషయంలో ఎవరు అడ్డువచ్చినా ఊరుకునేది లేదని చంద్రబాబు అన్నారు.నా విజన్ వల్ల దేశంలోనే నెంబర్‌వన్ నగరంగా హైదరాబాద్ తయారైందని సీఎం అన్నారు. 2047 నాటికి దేశంలోనే ఏపీ నెంబర్‌వన్ రాష్ట్రంగా మారాలన్నారు. ప్రపంచాన్ని శాసించే శక్తియుక్తులు మన పిల్లలకున్నాయని, పిల్లలను చదివించాలి, వారిలో నైపుణ్యాలు పెంచాలని సూచించారు. స్థానిక సంస్థల్లో పోటీకి పిల్లల నియంత్రణ చట్టం తీసేశామని తెలిపారు. చదువుకున్న యువతే మన రాష్ట్రానికి పెద్ద ఆస్తి అని చంద్రబాబు అన్నారు. గతంలో నాసిరకం మద్యంతో విచ్చలవిడిగా దోచుకున్నారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నాణ్యమైన మద్యం సరఫరా చేస్తున్నామని తెలిపారు. మత్తుపదార్థాల నిర్మూలనకు ఈగల్ పేరుతో డేగకన్ను ఉంచామని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ విషయంలో కఠిన చర్యలు ఉంటాయని రాష్ట్రంలో ల్యాండ్, శాండ్, గంజాయి మాఫియా లేకుండా చేస్తామని సీఎం అన్నారు. రేషన్ బియ్యం కొని విదేశాలకు అమ్ముతున్నారని అలాంటి అక్రమ వ్యాపారులపై కఠినచర్యలు ఉంటాయని అన్నారు.ప్రతి గ్రామంలో సోలార్ ప్యానళ్లు పెరగాలని ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఇస్తామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఏ గ్రామం చూసినా పరిశుభ్రంగా కనిపించాలని చెత్తాచెదారంతో కనిపించకూడదని అన్నారు. రాయదుర్గంలో ఇంటింటికీ తాగునీరు అందిస్తామని, కణేకల్, బొమ్మనహాళ్‌లో ఇసుక మేటలు పెరగకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఎక్కువమందికి ఉపాధి ఇచ్చే పరిశ్రమలకు ఎక్కువ రాయితీ ఇస్తామని తెలిపారు. ఐదు నెలల్లోనే రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని అవి వస్తే వస్తే 4 లక్షల మందికి ఉపాధి వస్తుందని సీఎం చంద్రబాబు వివరించారు.ఎక్కడ అవినీతి జరిగినా ఆయా అధికారులపై చర్యలు తప్పవని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. ఇంటికివచ్చి ఇచ్చారా లంచం అడిగారా అని ప్రజలను అడుగుతామని అన్నారు. అభిప్రాయాలు చెప్పేటప్పుడు ప్రజలు వాస్తవాలే చెప్పాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నిత్యం పనిచేస్తామని తెలిపారు. బిందు, తుంపర సేద్యానికి మళ్లీ ప్రాధాన్యత ఇస్తామని సీఎం తెలిపారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజి తరువాయి)

సముద్ర తీరపు ప్రాంత మత్స్యకారులు, గ్రామస్థులు నిత్యం భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎక్కడ తమ ఇళ్లు, భూములు సముద్రంలో కలిసి పోతాయోనని బెంబేలెత్తిపోతున్నారు. ఫెయింజల్ తుపాన్ ప్రభావం కాకినాడ జిల్లా యు కొత్తపల్లి మండలం ఉప్పాడ తీరంపై తీవ్రంగా చూపింది. గత రెండు రోజులుగా సముద్రంలోని పెను మార్పులు ఏర్పడి రాకాసి అలలు తీవ్ర ప్రభావం చూపాయి. కెరటాల తాకిడికి తీర ప్రాంత గ్రామాలు కోత బారిన పడ్డాయి. విద్యుత్ స్తంభాలు, గృహాలు, చెట్లు నేలకొరిగి సముద్రంలో కలిసిపోయాయి. బాధితులు నిలవడానికి నీడ లేక రోడ్డున పడ్డారు. ప్రధానంగా ఉప్పాడ, మాయాపట్నం సూరాడపేట, కోనపాపపేట గ్రామాలు కోత బారిన పడ్డాయి. నెల రోజుల వ్యవధిలో రెండు తుపాన్ల ప్రభావం తీర ప్రాంత గ్రామాలపై పడటంతో మత్స్యకార కుటుంబాలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నాయి. మరోవైపు నైరుతి బంగాళాఖాతంలో ఫెంగల్ తుపాను గంటకు 12 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతోంది. ప్రస్తుతం పుదుచ్చేరికి 150 కిలోమీటర్లు, చెన్నైకి 140 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది. సాయంత్రానికి తుపానుగా తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి తీరాల వద్ద, కారైకాల్-




మహాబలిపురం మధ్య పుదుచ్చేరి సమీపంలో తీరం దాటే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. ఈ ప్రభావంతో దక్షిణకోస్తా, రాయలసీమలో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వివరించింది. తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లాల తీరం వెంబడి ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. 70 నుంచి 90 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల్లో ఆకస్మిక వరదలకు అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ ప్రకటించింది. కాగా ఫెంగల్? తుపాన్?పై విపత్త నిర్వహణ శాఖ, జిల్లా కలెక్టర్లు, సీఎంఓ, రియల్ టైం గవర్నెన్స్ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అన్ని స్థాయిల్లో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు రియల్ టైంలో అంచనా వేసి అందుకనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్టీజీ ద్వారా నిరంతర పర్యవేక్షణతో ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం పేర్కొన్నారు. అన్ని స్థాయిల్లో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసుకుని పూర్తి సమన్వయంతో పనిచేయాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. తుపాన్? కారణంగా ఆకస్మిక వరదలు వస్తాయనే సమాచారం నేపథ్యంలో ఆయా జిల్లాల అధికారులు డిజాస్టర్ టీంను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఆస్తి, ప్రాణ నష్ట నివారణకు ముందునుంచే జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు. సహాయక చర్యలు, పునరావాస కార్యక్రమాలకు సమాయాత్తం కావాలని జిల్లా కలెక్టర్లకు సీఎం ఆదేశాలిచ్చారు. తుపాన్?పై ధాన్యం రైతులు ఆందోళనగా ఉన్నారని, నిర్దిష్టమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అన్నదాతలకు చేరవేయాలని అధికారులకు చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

# కూటమి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమ ప్రభుత్వం..!

**-ప్రజలకు ఇచ్చిన హామీలను చంద్రబాబు తూచా తప్పకుండా అమలు.**

**-ఒక రోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ నవంబర్ 30:
ఇది ప్రజల సంక్షేమ ప్రభుత్వమని రాష్ట్ర అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలను సగర్వంగా నిర్వహిస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి మాసం నుంచే ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను పెంచి ప్రతినెలా ఒకటో తేదీన పంపిణీ చేస్తున్నామని అన్నారు. డిసెంబర్ 1 ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే ప్రభుత్వం నవంబర్ 30 నే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు . అందులో భాగంగా శనివారం నంద్యాల నియోజకవర్గం లోని 29 వ వార్డు టిడిపి ఇంచార్జ్ మంజుల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో షాదిక్ నగర నందు మంత్రి ఫరూక్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్న



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రజల తరపున మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛన్ల పెంపు తో పాటు మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించే కార్యక్రమాన్ని కూడా చేపట్టామని తెలిపారు అంతేకాకుండా గత వైసిపి ముఖ్యమంత్రి జగన్ తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దుచేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తీవ్ర అధ్వానంగా ఉన్న రోడ్లను కూటమి ప్రభుత్వం బాగు చేయించే కార్యక్రమాన్ని కూడా చేపట్టిందని గుర్తు చేశారు. గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టి పంచాయతీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చూస్తుందని మంత్రి ఫరూక్ తెలిపారు. టీడీపి ఎన్నికల మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను దశల వారీగా ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. గత ఐదేళ్ల జగన్ మోహన్ రెడ్డి పాలన మొత్తం అవినీతి మయం అన్నారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు, రంగాలను వైసిపి ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 5 మాసాల్లోనే రాష్ట్రంలో అభివృద్ధి ,సంక్షేమం రెండు కళ్లులా అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, కౌన్సిలర్ శ్రీదేవి, వాకా శివశంకర్ యాదవ్, గుద్దేటి వెంకటేశ్వర్లు ,జెపి, బ్యాంక్ తిమ్మయ్య , చాబోలు ఇలియాజ్ , బద్రిశెట్టి రవికుమార్ , నాగరత్నమ్మ , సాయిరాం, జ్యోతి రాయల్, వేద సాయి, సంపంగి జయకృష్ణ, మంజుల సుధాకర్, నరేష్ మరియు సచివాలయ సిబ్బంది ,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లాలో 95.49 శాతం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ పూర్తి.!

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 30: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని సాయంత్రం 6 గంటల సమయానికి 95.49 శాతం పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ జి రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రం సమీపంలో మంచానికే పరిమితమైన బాలుడు హేమంత్, మరొక పెన్షన్ లబ్ధిదారులైన గాజుల లక్ష్మీదేవికి పింఛన్ మొత్తాలను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అందచేశారు. డిసెంబర్ ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే అన్ని మండలాలలో సాయంత్రం 6 గంటల సమయానికి 2,06,836 మందికి 87.49 కోట్ల పెన్షన్ల మొత్తాన్ని పంపిణీ చేసి 95.49 శాతం పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఊడు మాల్పుపురం లో పంటకోత ప్రయోగం.





ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ నవంబర్ 30: నంద్యాల మండలం యందు ఊడుమాల్పురం గ్రామంలో వరి లో పంటకోత ప్రయోగం నిర్వహించడం జరిగింది. ఈ పంట కోత ప్రయోగానికి పర్యవేక్షణ అధికారిగా జిల్లా వ్యవసాయ అధికారి వై వి మురళీ కృష్ణ గారు పాల్గొనడం జరిగింది. ఈ పంట కోత ప్రయోగంలో భాగంగా ఈ రోజు వరి పంటలో 5X 5 మీటర్ల భాగంలో పంట కోత ప్రయోగంలో 17.350 కేజీ లు దిగుబది రావడం జరిగింది దీని ప్రకారం ఎకరానికి 28.1 క్వింటల దిగుబడి రావడం జరుగుతుందని తెలియచేశారు.జిల్లా వ్యవసాయ అధికారి నంద్యాల వారు మాట్లాడుతూ వరి పంటలో పంట కోత ప్రయోగం గ్రామాన్ని ఒక యూనిట్ గా తీసుకొని వీటి దిగుబడి ఆధారంగా గ్రామంలో క్రాప్ ఇన్సూరెన్సు వర్తింపచేస్తారని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమములో వ్యవసాయ విస్తరణ అధికారి మనోహర్, గ్రామ వ్యవసాయ సహాయకురాలు సంధ్య పాల్గొనడం జరిగింది.

# ర్యాగింగ్,మహిళా సాధికారిత,సైబర్ క్రైమ్ పై అవగాహన.!

**-నంద్యాల మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రమేష్ కుమార్.**

ఆంధ్ర ప్రగతి పాణ్యం నవంబర్ 30:
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల మహిళా పోలీస్ ఇన్స్పెక్టర్ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్జీఎం కళాశాల మరియు నంద్యాల గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నందు సైబర్ క్రైమ్ ర్యాగింగ్ మహిళలపై జరిగే నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమం నందు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు గారు మాట్లాడుతూ ర్యాగింగ్ చేయడం అంటే ఒక వ్యక్తిని అవమానించడం లేదా చికాకు బెదిరింపులు మొదలగునవి చేయడం నేరం,విద్యాసంస్థల్లో ర్యాగింగ్ నిషేధించడం జరిగిందని ర్యాగింగ్ చేయడం వలన విద్యార్థి జీవితం నాశనం కావడం మాత్రమే కాకుండా మీపై మీ తల్లిదండ్రులు పెంచుకున్న నమ్మకం అడియాశాలుగానే మిగిలిపోతాయి.
ఎవరైనా విద్యార్థి ర్యాగింగ్ కార్యకలాపాలకు పాల్పడితే విద్యాసంస్థల నుండి సస్పెండ్ చేయడంతో పాటు డిపార్ట్ చేయడం కూడా జరుగుతుందని తెలియజేశారు. మహిళా సాధికారత అనేది



మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు మరియు స్వేచ్ఛలను కల్పించడం. ఇది మహిళల స్వయంప్రతిపత్తి, స్వాతంత్ర్యం మరియు సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించడం. ముఖ్యంగా మహిళలకు విద్యను అందించడం,ఆర్థిక స్వాతంత్ర్యం మరియు ఆర్థిక అవకాశాలను కల్పించడం. రాజకీయలలో ప్రాతినిధ్యం ప్రాతినిధ్యాన్యత కల్పించడం. సామాజిక సమానత్వం సామాజిక సమానత్వాన్ని కల్పించడంమని తెలియజేశారు. సైబర్ క్రైమ్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ నేరాల



నియంత్రణకు స్వీయ అప్రమత్తతే ముఖ్యమని తెలియజేశారు. ఎవరైనా సైబర్ క్రైమ్ నేరగాళ్ల మాయలో పడి మోసపోతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేసి సహాయం పొందవచ్చు.
ఎట్టి పరిస్థితుల్లోనూ తెలియని వ్యక్తుల నుండి వచ్చే లింకులను ఓపెన్ చేయకూడదని, ఆన్లైన్ లావాదేవీలు చేసే క్రమంలో టెక్నాలజీని వాడుతున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని అత్యాశకు వెళ్లి సైబర్ క్రైమ్ నేరగాళ్ల మాయలో పడవద్దని తెలియజేశారు.

# న్యూమోనియా బాధితురాలికి ఆర్థిక సాయం అందించిన స్ఫూర్తి సేవా సమితి.



ఆంధ్ర ప్రగతి డోన్ నవంబర్ 30: కష్టాల్లో ఉన్నావారిని ఆదుకోవడం మానవ ధర్మం అని స్ఫూర్తి సేవా సమితి వ్యవస్థపాక అధ్యక్షుడు స్ఫూర్తి మధు అన్నారు. డోన్ పాతబుగ్గ శివాలయం పూజారి అనిల్ శర్మ భార్య నందిని న్యూమోనియా వ్యాధిని ఆసుపత్రిలో చూపించుకోవడానికి ఆర్థిక భారం అయిందని స్థానికుల ద్వారా తెలుసుకున్న స్ఫూర్తి సభ్యులు దాతల సహకారంతో ముప్పై వేల రూపాయల ఆర్థిక సాయాన్ని శనివారం నాడు అనిల్ శర్మ తల్లిదండ్రులకు అందించారు. నందిని ఆరోగ్య పరిస్థితి గురించి సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన వెంటనే సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్న దాతల దేవుళ్ళకు స్ఫూర్తి సభ్యులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆర్ట్ రమణ, స్ఫూర్తి సభ్యులు భాస్కర్, రాము, చంద్ర, దిలీప్, శివయ్య, పూల లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ప్రత్యేక ఓటరు జాబితాను రూపొందించండి.

**-జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ కె.కన్నబాబు.**
**-పారదర్శకంగా ఫిర్యాదుల విచారణ.**
**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**






ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 30:
ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం - 2024లో భాగంగా ఓటర్ల జాబితాను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా రూపొందించాలని ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి కె. కన్నబాబు ఈఆర్వోలు, ఏఈఆర్వోలను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం - 2025 లో భాగంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జేసీ విష్ణుచరణ్ లతో కలిసి ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ కె.కన్నబాబు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో సమీక్ష నిర్వహించారు. టిడిపి తరఫున ప్రసాద్ రెడ్డి, సిపిఎం ప్రతినిధి లక్ష్మణ్, వైఎస్ఆర్సిపి తరఫున సాయిరాం రెడ్డి, సమాజ్వాది పార్టీ తరఫున శ్రీనివాసులు, కాంగ్రెస్ నుండి రియాజ్ భాష, బిజెపి తరఫున కసెట్టి చంద్రశేఖర్, బిఎస్పీ ప్రతినిధి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ కన్నబాబు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకే ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమంలో స్వీకరించిన క్లైమ్ లు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా విచారించి ఓటర్ల జాబితాలో పొందుపరచాలన్నారు. దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున జరిగే ఎన్నికల నిర్వహణలో చిన్న తప్పు జరగకుండా ఉండాలంటే ఎన్నికల కమీషన్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనలు పాటిస్తే తప్పులు జరిగేందుకు అవకాశం ఉండదన్నారు. బిఎల్వోలు క్షేత్రస్థాయిలో 100 శాతం ఇంటింటి సర్వే చేపట్టాలన్నారు. ప్రతి ఓటర్ల జాబితాని పరిశీలన చేయాలని, బిఎల్వోలకు శిక్షణ కూడా ఇవ్వాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకుల ఫిర్యాదులను ముందుగానే అందించాలని, క్షేత్రస్థాయిలో నాయకులకు తెలియజేసి అందరూ సహకరించేలా చూడాలన్నారు. 2025 జనవరి 1వ తేదీ నాటికి స్వీకరించిన క్లెయిమ్స్, డిస్పోజల్స్ పూర్తి చేయాలన్నారు. ఫామ్-7 దరఖాస్తులను కమీషన్ నిబంధనలు పాటించి తొలగించాలన్నారు. పూర్తిగా 100 శాతం ప్రతి ఒక్క క్లెయిమ్, అభ్యంతరాలు ఖచ్చితంగా పరిశీలన జరగాలన్నారు. రాజకీయ పార్టీల నాయకులు అందించిన ఫిర్యాదులపై కూడా పరిశీలన తప్పనిసరిగా చేయడం జరుగుతుందని, బిఎల్వోలు మళ్లీ క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన చేస్తారన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా రూపొందించడం జరుగుతుందన్నారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో భాగంగా రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధుల నుండి అందిన ఫిర్యాదుల విచారణను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా చేపడుతున్నామన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు క్లెయిమ్స్ పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం జిల్లాలో 13,90,225 మంది ఓటర్లు ఉన్నారని.. ఫామ్-6, ఫామ్-7, ఫామ్-8కు సంబంధించి 5,326 క్లెయిమ్స్ పెండింగ్లో ఉన్నాయని కలెక్టర్ వివరించారు. వచ్చిన క్లెయిమ్స్, అభ్యంతరాల ఫిర్యాదులను గ్రామ పంచాయతీ, మండల, నియోజకవర్గ, రెవిన్యూ డివిజన్, జిల్లా స్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి 2025 జనవరి 1వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన ఒక్క ఓటరును కూడా తొలగించకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. క్షేత్రస్థాయిలో ఏవైనా క్లెయిమ్స్, అభ్యంతరాల విషయమై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. తప్పులు లేని ఓటర్ల జాబితా తయారు చేసేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు సహకారం అందించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, అన్ని నియోజకవర్గాల ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, స్వీప్ నోడల్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణం కోసం నిధులు మంజూరు.



ఆంధ్ర ప్రగతి రుద్రవరం నవంబర్ 30:
రుద్రవరం మండలం బీరవోలు గ్రామం లో శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం నిర్మాణముకు రూ 50 లక్షలు సిజిఎఫ్ నిధులు మంజూరైనట్లు టిడిపి నాయకుడు పుల్లగూర లక్ష్మీకాంత్ యాదవ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో నిధులు మంజూరు అయినా భూమి పూజ తోనే దేవాలయ నిర్మాణ పనులు ఆగిపోయాయన్నారు. తిరిగి ఆలయ నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామస్తులు ఎంఎల్ఏ భూమా అఖిల ప్రియ దృష్టికి తీసుకు వెళ్లారన్నారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే దేవాదాయ శాఖ మంత్రి తో మాట్లాడి వెంటనే దేవాలయ అధికారులను పనులు ప్రారంభించి త్వరగా దేవాలయ నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారన్నారు. ఆగిన దేవాలయ నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని కోరిన వెంటనే స్పందించి నిర్మాణ పనులకు ఆదేశించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్ , భూమా విక్యాత్ రెడ్డి, కి బిరవోలు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మాజీ మంత్రి రోజాపై పోలీసులకు ఫిర్యాదు చేసిన దళిత సంఘాలు



అమరావతి,నవంబర్ 30ఆంధ్ర ప్రగతి :
మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజాపై దళిత సంఘాలు పోలీసులకు ఫిర్యాదు చేశాయి. కర్నూలు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో దళిత సంఘాల నేతలు ఫిర్యాదు చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లా బాపట్లలోని సూర్యలంక బీచ్ లో దళిత ఉద్యోగితో చెప్పులు మోయించారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆమెపై పోలీసులు కేసు నమోదు చేసినట్టు తెలుస్తోంది.
వివరాల్లోకి వెళితే... 2023 ఫిబ్రవరిలో సూర్యలంక బీచ్ కు పర్యాటక మంత్రిగా ఉన్న రోజా వెళ్లారు. ఆమె సముద్రపు నీటిలోకి దిగే ముందు ఒడ్డున చెప్పులు వదిలారు. చెప్పులను జాగ్రత్తగా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. దీంతో, పర్యాటక శాఖ రిసార్ట్స్ లో పని చేస్తున్న ఒక ఉద్యోగి ఆమె చెప్పులను మోశారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ క్రమంలోనే... దళితులను రోజా అవమానించారంటూ కర్నూలు పోలీస్ స్టేషన్ లో ఈరోజు దళిత సంఘాలు ఫిర్యాదు చేశాయి.

# ఏపీలో 88 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి

## రెండు నెలలది కలిపి పంపిణీ చేస్తున్న అధికారులు
## సెర్ప్ రాష్ట్ర సీఈవో వీర పాండియన్ వెల్లడి



అమరావతి,నవంబర్ 30ఆంధ్ర ప్రగతి : ఏపీ రాష్ట్రవ్యాప్తంగా 88 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి అయ్యిందని సెర్ప్ రాష్ట్ర సీఈవో వీర పాండియన్ చెప్పారు. అనంతపురం జిల్లాలో అత్యధికంగా 93 శాతం మందికి పింఛన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. గత నెల పింఛను తీసుకోలేకపోయిన వారికి ఇవాళ రెండు నెలలది కలిపి చెల్లిస్తున్నామని అన్నారు. ఇలా గత నెల పించను తీసుకోలేకపోయిన వారు రాష్ట్రవ్యాప్తంగా 21,400 మంది ఉన్నారని తెలిపారు. భర్తను కోల్పోయిన వితంతువులకు వెంటనే పింఛను మంజూరు చేసేలా సీఎం చంద్రబాబు ఆదేశించారని తెలిపారు.భర్త చనిపోయిన వారికి మరుసటి నెల నుంచే వితంతు పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వివరించారు. ఇతర జిల్లాల్లో పింఛన్ పంపిణీ నెట్?వర్క్? కారణంగా నిదానంగా జరుగుతోందని అన్నారు. డిసెంబర్? 1 ఆదివారం అయినందున శనివారం రాష్ట్రవ్యాప్తంగా పింఛన్లు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు సెర్ప్ సీఈవో వీర పాండియన్ వెల్లడించారు. అణగారిన వర్గాలకు అండగా ఉండటమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. అనంతపురం జిల్లా నేమకల్లులో ఇంటింటికి పింఛన్ల పంపిణీలో సీఎం పాల్గొన్నారు. వితంతువు రుద్రమ్మ ఇంటికెళ్లిన సీఎం ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె కుటుంబసభ్యులతోనూ మాట్లాడారు. అనంతరం రుద్రమ్మకు స్వయంగా సీఎం పెన్షన్ అందించారు. ఇల్లు లేదని రుద్రమ్మ చెప్పడంతో వారికి వీలైనంత త్వరగా స్థలం కేటాయించి ఇల్లు కట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నేమకల్లులో దివ్యాంగురాలు భాగ్యమ్మ ఇంటికి సీఎం చంద్రబాబు వెళ్లారు. భాగ్యమ్మ కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భాగ్యమ్మకు దివ్యాంగ పింఛను 15 వేల రూపాయలను అందించారు. నేరుగా ముఖ్యమంత్రి ఇంటికి వచ్చి పెన్షన్ అందించడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ జగదీష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు తమ గ్రామానికి రావడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఏం సాధించారని మీకు శాలువా కప్పాలి?

## : జగన్ కు మంత్రి గొట్టిపాటి ప్రశ్న



అమరావతి,నవంబర్ 30ఆంధ్ర ప్రగతి :
వైసీపీ అధినేత జగన్ పై ఏపీ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఏం చేశారని మీకు శాలువా కప్పాలని ఆయన ప్రశ్నించారు. విద్యుత్ వ్యవస్థను నాశనం చేసినందుకు మీకు శాలువా కప్పాలా? అని అన్నారు. తొమ్మిది సార్లు కరెంట్ ఛార్జీలు పెంచినందుకు శాలువా కప్పాలా? అని ప్రశ్నించారు. వ్యవస్థలను నాశనం చేసినందుకు శాలువా కప్పాలా? అని ఎద్దేవా చేశారు. దేశంలోనే అతిపెద్ద అవినీతి సామ్రాట్ అని సన్మానం చేయాలా? అని ప్రశ్నించారు. విద్యుత్ వ్యవస్థపై రూ. లక్ష కోట్లు అప్పుచేశారని గొట్టిపాటి మండిపడ్డారు. జగన్ అవినీతి గతంలో రాష్ట్రం దాటితే... ఇప్పుడు ఏకంగా దేశం దాటిందని అన్నారు. జగన్ నిర్వాకంతో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కిపోయిందని దుయ్యబట్టారు.

# ఆల్ మదథ్ కంప్యూటర్ సెంటర్ విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ నవంబర్ 30:
ఆల్ మద త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుపబడుతున్న అల్ మద ద్ కంప్యూటర్ సెంటర్లో కోర్సు పూర్తి అయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ను రావు స్ కళాశాల ప్రిన్సిపాల్ అంకయ్య సార్ చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది అని అకుమళ్ళా రహీమ్ తెలిపారు. ఈ సందర్భముగా గురుజాడ అప్పారావు 110 వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా చైర్మన్ ఆకు మల్ల రహీమ్ మాట్లాడుతూ మా కంప్యూటర్ సెంటర్ గత నాలుగు సంవత్సరాలు నుండి అనేక మంది విద్యార్థులకు కంప్యూటర్ విద్యతో పాటు నైతిక విలువలు,సామాజిక బాధ్యత వంటి అంశాలపై కూడా అవగాహన కల్పిస్తూ భవిష్యత్తులో సమాజంలో ఉన్నతంగా ఎదగాలనే ఆశయం తో పనిచేస్తున్నాం అని తెలిపారు. జనవరి నెలలో నూతన బ్యాచ్ ప్రారంభం అవుతుంది అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయి అడ్మిషన్ కొరకు ,చివరి తేదీ జనవరి 15




లోపు సంప్రదించాలని కోరారు. జనవరి బ్యాచ్ వారికి స్పోకెన్ ఇంగ్లీష్ కూడా నేర్పించడం జరుగును అని తెలిపారు. ముఖ్య అతిథి రావుస్ కళాశాల ప్రిన్సిపాల్ అంకయ్య సార్ మాట్లాడుతూ నేడు కంప్యూటర్ విద్య అన్నది ప్రతి వ్యవస్థలో కూడ ఉద్యోగ అవకాశాలు కు కంప్యూటర్ విద్య అన్నది తప్పనిసరి. ప్రైవేటు కంపెనీ లలో కంప్యూటర్ కోర్సు చేసిన వారికి మంచి భవిషత్తు ఉన్నదని,కావున విద్యార్థి దశనుండి కంప్యూటర్ విద్య నేర్చుకోవాలని తెలుపుతూ , కేంద్ర ప్రభుత్వం చే




గుర్తింపు కల్గిన సర్టిఫికెట్ కోర్సులు నేర్పిస్తున్న అల్ మద థ్ కంప్యూటర్ సెంటర్ చైర్మన్ రహీమ్ గారిని అభినందించారు.అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్చార్జి రహంతుల్లా,ఫ్యాకల్టీ అబ్దుల్ మజీద్,చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం నంద్యాల పట్టణ అధ్యక్షులు ఆటోనగర్ వాసు, నబిరసూల్, సుబ్బయ్య,మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సాగునీటి సంఘాల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించండి.!

**-డిసెంబర్ 8న నీటి వినియోగదారుల సాగునీటి సంఘాల ఎన్నిక. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 30:
జిల్లాలో ప్రశాంత వాతావరణంలో సాగునీటి సంఘాల ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల నిర్వహణపై నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, ఆర్డీఓలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఇరిగేషన్ శాఖ ఎస్ఈ సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల నిర్వహణకు పటిష్ట ప్రణాళిక రూపొందించుకొని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. డిసెంబర్ 5 తేదీన సాగునీటి సంఘాల ఎన్నికలకు ప్రకటన




వెలువడుతుందన్నారు. డిసెంబర్ 8వ తేదీ నాడు ఎన్నికల ప్రక్రియ వుంటుందన్నారు. కేసి కాల్వ కింద 52, ఎస్సార్బీసీ కింద 50, తెలుగు గంగ కింద 47, శివ భాష్యం ప్రాజెక్ట్ కింద 7, మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల కింద 104, మైలవరం కింద ఒకటి వెరసి మొత్తం 261 నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందుకు సంబంధించిన ఓటర్ల జాబితా సంబంధిత తాసిల్దారుల నుండి తీసుకోవాలన్నారు. ఓటింగ్ నిర్వహించే ప్రదేశాన్ని రైతులందరికీ తెలిసేలా విస్తృత పబ్లిసిటీ ఇవ్వాలన్నారు. నామినేషన్ల ప్రక్రియ, ప్రాదేశిక సభ్యులు, అధ్యక్ష మరియు ఉపాధ్యక్షులు ఎన్నికలు ప్రక్రియ కూడా అదే రోజు జరుగుతుందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలను పటిష్టాత్మకంగా తీసుకొని నిర్వహించాలన్నారు. ఏ చిన్న సంఘటన జరిగిన స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఐదు లక్షల ఎకరాలకు పైగా ఇరిగేషన్ ల్యాండ్ ఉందని నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు బాధ్యతగల అధికారులను నియమించామన్నారు. ఎన్నికలలో నామినేషన్ వేసిన వ్యక్తిని ఎన్నుకోవడానికి రైతులు చేతులెత్తి తమ యొక్క ఆమోదాన్ని తెలపాలన్నారు. 11వ తేదీన డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 14వ తేదీన ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ఎంఈవోలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు.

**రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు.**

**-నేర నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షనే లక్షంగా విజిబుల్ పోలిసింగ్.**
**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా నవంబర్ 30:
నంద్యాల జిల్లాలో నేర నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పట్టణ శివారు ప్రాంతాలలో మరియు గ్రామాలలో వల్నరబుల్ ఏరియాలలో గడిచిన 24 గంటలలో పోలీస్ అధికారులు వారి సిబ్బంది సహాయంతో మరియు ప్రతి సబ్ డివిజన్ నందు గల డ్రోన్ కెమెరాల సహాయంతో అసాంఘిక శక్తులకు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని కట్టడి చేయడానికి తీసుకున్న ఎన్ఫోర్స్మెంట్, విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలియజేశారు.జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాలపై విశ్రుతంగా అవగాహన కల్పిస్తున్నా నిభందనలు ఉల్లంఘించిన వారిపై మోటారు వాహన చట్టాన్ని ఉపయోగించి గడిచిన 24 గంటల్లో డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహన ధ్రువపత్రాలు లేకుండా వాహనాలు నడిపే 543 మందిని గుర్తించి 2,52,495/-రూపాయలను జరిమానా విధించడం జరిగింది మరియు మద్యం సేవించి వాహనాలు నడిపే




21 మందిని గుర్తించి 21 వాహనాలను తదుపరిచర్య నిమిత్తం స్వాధీనం చేసుకోవడం జరిగింది. నేర నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షనే లక్షంగా విజిబుల్ పోలిసింగ్ లో భాగంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నేరమని తెలియజేస్తూ గడిచిన 24 గంటలలో 66 కేసులు నమోదు చేయడంతో పాటు బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయుచున్న వారిపై 51 కేసులు నమోదు చేసి 4290 రూపాయలు జరిమాన విధించడం జరిగింది.ప్రజల జీవితాలను నాశనం చేసే మట్కా ,జూదం మొదలగు వాటిపై దాడులు చెయ్యడం జరిగింది.ఈ దాడులలో డోన్ రూరల్ పోలీసు స్టేషన్ పరిదిలో పోలీసు అధికారులకు రాబడిన సమాచారం మేరకు పేకాట ఆడుచున్న వారిపై దాడి చేసి కేసు నమోదు చెయ్యడంతోపాటు



17 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి తదుపరి చర్య నిమిత్తం 1,48,200/-రూపాయలను స్వాదినం చేసుకోవడం జరిగింది. ఆత్మకూరు సబ్ డివిజన్ నందికొట్కూర్ టౌన్ స్టేషన్ పరిదిలో మట్కా ఆడుచున్న వారిని కనిపెట్టి వారిపై 03 కేసులు నమోదు చేయి ముగ్గురిని అరెస్ట్ చెయ్యడంతోపాటు తదుపరిచర్య నిమిత్తం 3250/-రూపాయలను స్వాదినం చేసుకోవడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం పేదకు ఇచ్చే బియ్యాన్ని పక్కదారిన ఎక్కువ దరకు అమ్ముకోవద్దనికి ఆటొలో తరలిస్తుండగా రాబడిన సమాచారం మేరకు డోన్ టౌన్ పోలీసు అధికారులు దాడి చేసి పట్టుకొని కేసు నమోదు చేసి 11 బియ్యం బస్తాలను ఒక ఆటోను తదుపరి చర్య నిమిత్తం స్వాదినం చేసుకోవడం జరిగింది.

# బస్సులో యాసిడ్‌తో దాడి...

## ముగ్గురు ప్రయాణికులకు గాయాలు

అమరావతి,నవంబర్ 30ఆంధ్ర ప్రగతి :
ఏపీలో మహిళలపై దాడులు కలవరానికి గురి చేస్తున్నాయి. విశాఖపట్నంలో ఓ అగంతకుడు బస్సుపై యాసిడ్‌తో దాడి చేశాడు. ఈ ఘటనలో ముగ్గురు మహిళా ప్రయాణికులకు గాయాలు కాగా వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. విశాఖ కంచెరపాలెం ఐటీఐ జంక్షన్ వద్ద నిలిచి ఉన్న ఆర్టీసీ బస్సుపై గుర్తు తెలియని వ్యక్తి బస్ ఎక్కి తన వెంట తెచ్చుకున్న యాసిడ్‌తో మహిళలపై దాడి చేసి పారిపోయాడు. ఈ ఘటనలో ముగ్గురు మహిళా ప్రయాణికులపై పడిందని విశాఖ పోలీస్ కమిషనర్ తెలిపారు. గాయపడ్డ మహిళలను ఊర్వశి జంక్షన్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నామని పేర్కొన్నారు. నిందితుడిని త్వరలోనే గుర్తించి పట్టుకుంటామని తెలిపారు.

## అధికారులు సహకరించవద్దని

# చంద్రబాబు, లోకేశ్ ఏమైనా చెప్పారా

(మొదటి పేజి తరువాయి)

ఈ నేపథ్యంలో... పవన్ వ్యాఖ్యలపై వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పందించారు. "అధికారులు మీకు సహకరించడంలేదని నిప్పులు చెరుగుతున్నారు కదా...! మీరు అధికారంలోనే ఉన్నారు కదా...! ఇప్పుడు మాకు అనుమానం వస్తోంది. మీరు వెళితే సహకరించవద్దని అధికారులకు చంద్రబాబు గానీ చెప్పారా? లేక, లోకేశ్ గానీ చెప్పారా?
21 సీట్లలో పోటీ చేస్తే 21 సీట్లలో తన పార్టీని గెలిపించిన వ్యక్తి, 100 పర్సెంట్ స్ట్రయిక్ రేట్ ఉన్న వ్యక్తి... పవన్ కల్యాణ్. అలాంటి వ్యక్తి తనకు అధికారులు సహకరించడంలేదని చెబుతున్నాడు. అధికారులు సహకరించకపోతే మీరు ఏంచేయాలి? మీరు ప్రభుత్వంలో ఉన్నారా, లేక ఇంకా ప్రశ్నించే ధోరణిలో ఉన్నారా? అనేది ఆలోచించుకోవాలి.
మీరు కాకినాడ వెళ్లి సినిమా షూటింగ్ తరహాలో డ్రామా కార్యక్రమం చేశారు తప్ప, పీడీఎస్ బియ్యంను ఆపాలన్న చిత్తశుద్ధితో మీరు వెళ్లలేదు. పీడీఎస్ బియ్యం పంపిణీ కోసం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.11 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాయి. కానీ, మీ ఎమ్మెల్యేలు వాటాలు తీసుకుని ఈ బియ్యం ఎగుమతులు చేస్తున్నారు. మీరు మాత్రం కాకినాడ వెళ్లి అక్కడి ఎస్పీ మీద, అధికారుల మీద కేకలు వేస్తున్నారు.
కాకినాడ పోర్టులో రెండు చెక్ పోస్టులు ఉన్నాయి. ఈ రెండు చెక్ పోస్టులు పౌరసరఫరాల శాఖకు చెందినవి. ఆ పౌరసరఫరాల శాఖను మీ పక్కన కూర్చున్న మనోహర్ గారు నిర్వహించడం లేదా? ఆయన మీ పార్టీకి చెందినవారు కాదా? ఈ స్కాం నిజమైతే ముందు పౌరసరఫరాల శాఖ మంత్రి రాజీనామా చేయాలి. ఆ తర్వాత మీరు రాజీనామా చేయాలి.
కానీ మీరు బాధ్యతలను విస్మరించి, ఎవరిపైనో విమర్శలు చేస్తున్నారు. ఓడిపోయిన చంద్రశేఖర్ రెడ్డిపై విమర్శలు చేయడం వల్లే ఏమిటి ప్రయోజనం? మీరు ఇప్పుడు దారుణమైన పరిస్థితుల్లో ఉన్నారు. మిమ్మల్ని మీరే విమర్శించుకుంటున్నారు... ఆ ఎస్పీని మీరే విమర్శిస్తారు, పౌరసరఫరాల శాఖను కూడా మీరే విమర్శిస్తారు, ఈ ప్రభుత్వాన్ని మీరే విమర్శిస్తారు... ప్రభుత్వంలో బాధ్యత మాదే అని చెబుతారు కానీ, ఆ బాధ్యతను చేపట్టే స్థితిలో లేరు... ఈ పరిస్థితి చాలా విచిత్రంగా అనిపిస్తోంది.

ఈ సందర్భంగా నాకు ఓ సినిమా డైలాగ్ గుర్తుకువస్తోంది. నాకు తిక్కుంది... దానికో లెక్కుంది... కానీ ఇదంతా చూస్తే మీకు లెక్కలేనంత తిక్కుందని నాకు అర్థమవుతోంది" అంటూ పవన్ కల్యాణ్ పై అంబటి రాంబాబు విమర్శనాస్త్రాలు సంధించారు.

# స్థానికులకు ప్రతినెల మొదటి మంగళవారం టీటీడీ దర్శనం



అమరావతి,నవంబర్ 30ఆంధ్ర ప్రగతి : తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి స్థానికులకు గుడ్‌న్యూస్ తెలిపింది. టీటీడీ బోర్డు ఈనెల 18న తీసుకున్న నిర్ణయం మేరకు ఇకపై ప్రతినెల మొదటి మంగళవారం డిసెంబర్ 3న స్థానికులకు శ్రీవారి దర్శనం కల్పించాలని నిర్ణయించింది. ఇందుల్లో భాగంగా డిసెంబర్ 1న తిరుపతి మహతి ఆడిటోరియంలో , తిరుమలలోని బాలాజీ నగర్ లోని కమ్యూనిటీ హాల్ ఉదయం 5 గంటలకు టోకెన్లు జారీ చేయనున్నట్లు ప్రకటించింది. తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్, చంద్రగిరి , రేణిగుంట మండలాలతో పాటు తిరుమలకు చెందిన స్థానికులు తమ ఆధార్ ఒరిజినల్ కార్డును చూపించి టోకెన్లు పొందవచ్చని అధికారులు వెల్లడించారు.